# విశేష షోడశ సువాసినీ పూజ

**శ్రీమాత్రేనమః**

**శ్రీ గురుభ్యోనమః**

**అమ్మవారిని ప్రకృతి స్వరూపంలో దర్శించుకోవాలనుకునే వారికి, 16 నిత్యల స్వరూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. ఈ పదహారు నిత్యలు కూడా, 16 చంద్రకళలే. కామేశ్వరి, భగమాలిని......అన్న పేర్లతోకల ఈ దేవతల పూజా విధానము గత సంచికలలో (డిసెంబరు, 2022) వివరించబడినవి. ఆ నిత్యలనే సువాసినుల రూపంలో అర్చించినప్పుడు అది విశేష షోడశ సువాసినీ పూజ అవుతుంది.**

అది ఎలాగో చూద్దాము.

* సంప్రదాయ బద్ధంగా, చక్కగా అలంకరించుకున్న 16 మంది సువాసినులను క్రింది పటములో చూపించినట్లు కూర్చోబెట్టాలి.
* మధ్యలో ఉన్న 16వ సువాసిని మహానిత్య. ఆ స్థానంలో, వయసులో అందరికన్నా పెద్దవారిని కూర్చోబెట్టాలి. వీరిని పూజ చేయడానికి
* రకమునకు 16 ఫలములు చొప్పున 16 రకాల ఫలములు
* 16 రంగుల చీరలు
* 16 రకముల పుష్పములు
* 16 రకముల మధుర భక్ష్యములు సేకరించి పెట్టుకోవాలి.

ఈ 16 సువాసినులను పూజ చేయడానికి మరొక 16 మంది ఉపాసకులు వారి ముందు కూర్చోవాలి. సాధారణంగా సువాసినులను ఉన్నత ఉచితాసనంలో కూర్చోబెట్టి, వారి పాదముల వద్ద ఉపాసకులు ఆసీనులు కావడం ఉత్తమ పద్ధతి. ఈ క్రింది పూజా విధానంతో ప్రతి ఒక్కరూ వారి వారి సువాసినులను పూజ చేయాలి.

**పూజా విధానము**

### 1. గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైఓం శ్రీ గురవే నమః.

### 2. గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

**3. ఆచమనము**

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్త్వాయ స్వాహా
క్లీం విద్యా తత్త్వాయ స్వాహా
సౌః శివ తత్త్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)
ఐం క్లీం సౌః సర్వ తత్త్వేభ్యః స్వాహా

**4. ప్రాణాయామము**

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి (ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.
కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.
ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.
చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

**5. సంకల్పం**

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, వియదాది జగన్మాత అనుగ్రహ సిద్ధ్యర్థం, నిత్య సౌభాగ్య సిద్ధ్యర్థం, నిత్యాదేవీ రూపేణ, షోడశ సువాసినీ పూజాం కరిష్యే.

**6. ఆవాహనము**

16 స్థానములలో ఉన్న సువాసినులను ఒకరి తరువాత ఒకరుగా, 16 నిత్యల మంత్రములతో ఆవాహన చేయాలి.

**కామేశ్వరి**

1. ఐం హ్రీం శ్రీం అం ఐం స క ల హ్రీం నిత్యక్లిన్నే మదద్రవే సౌః అం కామేశ్వరి నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతాం ఆవాహయామి

**భగమాలిని** (ఈ దేవత మంత్రాన్ని పైకి చదవకూడదు)

2. ఐం హ్రీం శ్రీం ఆం ఐం భగభుగే భగిని భగోదరి భగమాలే భగావహే భగగుహ్యే భగయోని భగినిపాతిని సర్వ భగవశంకరి భగరూపే సర్వాణి భగాని మే హ్యానయ వరదే రేతే సురేతే భగ క్లిన్నే క్లిన్నద్రవే క్లేదయ ద్రావయ అమోఘే భగ విచ్చే క్షుభః క్షోభయ, సర్వ సత్వాన్ భగేశ్వరి, ఐం బ్లూం, జేం బ్లూం, మోం బ్లూం , హేం బ్లూం, హేం క్లిన్నే, సర్వాణి భగానిమే వశమానయ స్త్రీం హర బ్లేం హ్రీం ఆం భగమాలిని నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

# షోడశీ నిత్యా సువాసినీ మండలం



ఐం హ్రీం శ్రీం భగమాలినీ నిత్యా దేవతాం ఆవాహయామి.

**నిత్యక్లిన్న**

3. ఐం హ్రీం శ్రీం ఇం ఓం హ్రీం నిత్యక్లినే మదద్రవే స్వాహా ఇం నిత్యక్లిన్నా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం నిత్యక్లిన్నా నిత్యా దేవతాం ఆవాహయామి.

**భేరుండా**

4. ఐం హ్రీం శ్రీం ఈం ఓం క్రోం భ్రోం క్రౌం ఝ్రౌం ఛ్రౌం జ్రౌం స్వాహా ఈం భేరుండా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం బేరుండా నిత్యా దేవతాం ఆవాహయామి.

**వహ్నివాసిని**

5. ఐం హ్రీం శ్రీం ఉం ఓం హ్రీం వహ్నివాసిన్యై నమః ఉం వహ్నివాసినీ నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం వహ్ని వాసినీ నిత్యా దేవతాం ఆవాహయామి.

**మహా వజ్రేశ్వరి**

6. ఐం హ్రీం శ్రీం ఊం హ్రీం క్లిన్నే ఐం క్రోం నిత్య మదద్రవే హ్రీం ఊం మహావజ్రేశ్వరి నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం మహా వజ్రేశ్వరీ నిత్యా దేవతాం ఆవాహయామి.

**శివదూతి**

7. ఐం హ్రీం శ్రీం ఋం హ్రీం శివదూత్యై నమః ఋం శివదూతీ నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం శివదూతీ నిత్యా దేవతాం ఆవాహయామి.

**త్వరితా**

8. ఐం హ్రీం శ్రీం ౠం ఓం హ్రీం హుం ఖే చ క్షే క్షః స్త్రీం హుం క్షేం హ్రీం ఫట్ ౠం త్వరితా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం త్వరితా నిత్యా దేవతాం ఆవాహయామి.

**కులసుందరి**

9. ఐం హ్రీం శ్రీం ఌం ఐం క్లీం సౌః ఌం కులసుందరీ నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం కులసుందరీ నిత్యా దేవతాం ఆవాహయామి.

**నిత్యా**

10. ఐం హ్రీం శ్రీం ౡం హ స క ల ర డైం హ స క ల ర డీం హ స క ల ర డౌః ౡం నిత్యా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం నిత్యా నిత్యా దేవతాం ఆవాహయామి.

**నీలపతాకా**

11. ఐం హ్రీం శ్రీం ఏం హ్రీం ఫ్రేం స్రూం క్రోం ఆం క్లీం ఐం బ్లూం నిత్య మదద్రవే హుం ఫ్రేం హ్రీం ఏం నీలపతాకా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

ఐం హ్రీం శ్రీం నీలపతాకా నిత్యా దేవతాం ఆవాహయామి.

**విజయ**

12. ఐం హ్రీం శ్రీం ఐం భ్ర్మ్యూం ఐం విజయా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం విజయా నిత్యా దేవతాం ఆవాహయామి.

**సర్వమంగళ**

13. ఐం హ్రీం శ్రీం ఓం స్వాం ఓం సర్వ మంగళా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం సర్వమంగళా నిత్యా దేవతాం ఆవాహయామి.

**జ్వాలామాలిని**

14. ఐం హ్రీం శ్రీం ఔం ఓం నమోభగవతి జ్వాలామాలిని దేవ దేవి సర్వభూత సంహార కారికే జాతవేదసి జ్వలంతి జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల హ్రాం హ్రీం హ్రూం ర ర ర ర ర ర ర ర జ్వాలా మాలినీ నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం జ్వాలామాలినీ దేవతాం ఆవాహయామి.

**చిత్రా**

15. ఐం హ్రీం శ్రీం శ్రీం అః చ్క్యౌం అః చిత్రా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం చిత్రా నిత్యా దేవతాం ఆవాహయామి.

**మహానిత్యా**

16. ఐం హ్రీం శ్రీం అఃం క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం అః ం షోడశీ మహా నిత్యా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఐం హ్రీం శ్రీం మహానిత్యా దేవతాం ఆవాహయామి.

**7. సింహాసనము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవీ ప్రీతర్థ్యం నవరత్న సింహాసనార్థే పుష్పం సమర్పయామి.
ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు రత్న సింహాసనార్థం పుష్పం సమర్పించాలి.

**8. పాద్యము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవీ ప్రీతర్థ్యం పాద్యం సమర్పయామి అని ఆ సువాసిని పాదముల మీద శుద్ధోకము చల్లాలి.
ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినుల పాదముల మీద, వారి ముందు కూర్చున్న ఉపాసకులు శుద్ధోదకం సమర్పించాలి.

**9. అర్ఘ్యము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం అర్ఘ్యం సమర్పయామి అని ఆ సువాసినికి రెండు చేతులను సున్నితంగా శుద్ధోదకంతో తుడవాలి.
ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులచేతులు వారి ముందు కూర్చున్న ఉపాసకులు శుద్ధోదకంతో తుడవాలి.

**10. ఆచమనీయం**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ముఖే ఆచమనీయం సమర్పయామి అని ఆ సువాసినికి నీరు త్రాగించాలి. ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు నీరు త్రాగించాలి.

**11. స్నానం**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం స్నానం స్నపయామి అని చెబుతూ, ఆ సువాసిని పాదములను ఒక ఇత్తడి పళ్లెములో ఉంచి, శుద్ధోదకంతో లేదా పసుపు కలిపిన నీటితో, విరివిగా అభిషేకం చేయాలి.
ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినుల పాదములకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు అభిషేకం చేయాలి.

ఇక్కడ వీలైనచో, శ్రీసూక్తము చదవుతూ అభిషేకం చేయడం మంచిది. అభిషకే పూర్తి కాగానే, సువాసినుల పాదములను శుభ్రవస్త్రముతో(ఉత్తమమైన వస్త్రము ఉపాసకులు ధరించిన చీర కొంగు) తుడిచి శుభ్రము చేసి, మరొక ఇత్తడి పళ్లెములో ఆ పాదములను ఉంచాలి.

**12. వస్త్రము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం వస్త్రం సమర్పయామి అని ఆ సువాసిని ఒడిలో నూతన వస్త్రములు ఉంచాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు నూతన వస్త్రములు(వివిధ రంగుల చీరలు) సమర్పించాలి.

**13. ఆభరణం**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ఆభరణం/ఆభరణార్థే పుష్పం సమర్పయామి అని చెబుతూ, సువాసినులకు శక్తి కొలది ఆభరణములు గానీ, పుష్పములు గానీ సమర్పించుకోవాలి.
ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు ఆభరణములు లేదా పుష్పములు సమర్పించాలి.

**14. హరిద్రా చూర్ణ సహిత కుంకుమ**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీతర్థ్యం, సౌభాగ్య సిద్ధ్యర్థే, హరిద్రా చూర్ణ సహిత కుంకుమాన్ ధారయామి అని చెబుతూ,పాదములకు పసుపు రాసి, అలంకరణ చేసి, నుదుట కుంకుమాలంకరణ చేయాలి.
ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు హరిద్రా చూర్ణ సహిత కుంకుమాలంకరణ చేయాలి.

**15. గంధము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం అంతర్బహిర్ సత్సంగ సిద్ధ్యర్థే గంధం ధారయామి అని చెబుతూ, సువాసిని యొక్క కంఠమునకు గంధమును మృదువుగా వ్రాయవలెను.
ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు గంధము మృదువుగా వ్రాయవలెను.

**16. పుష్పములతో పూజ**

**1. ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 1 నుండి 20 వరకు నామములను చదవాలి.



1. ఓం కకార రూపాయై నమః
2. ఓం కళ్యాణ్యై నమః
3. ఓం కళ్యాణ గుణశాలిన్యై నమః
4. ఓం కళ్యాణ శైల నిలయాయై నమః
5. ఓం కమనీయాయై నమః
6. ఓం కళావత్యై నమః
7. ఓం కమలాక్ష్యై నమః
8. ఓం కల్మషఘ్న్యై నమః
9. ఓం కరుణామృత సాగరాయై నమః
10. ఓం కదంబ కాననావాసాయై నమః
11. ఓం కదంబ కుసుమప్రియాయై నమః
12. ఓం కందర్ప విద్యాయై నమః
13. ఓం కందర్ప జనకాపాంగ వీక్షణాయై నమః
14. ఓం కర్పూరవీటీ సౌరభ్య కల్లోలిత కకుప్తటాయై నమః
15. ఓం కలిదోష హరాయై నమః
16. ఓం కంజ లోచనాయై నమః
17. ఓం కమ్ర విగ్రహాయై నమః
18. ఓం కర్మాది సాక్షిణ్యై నమః
19. ఓం కారయిత్ర్యై నమః
20. ఓం కర్మఫలప్రదాయై నమః

**2. ఐం హ్రీం శ్రీం భగమాలినీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ త్రిశతి నామములలో 21 నుండి 40 వరకు నామములను చదవాలి.



21. ఓం ఏకార రూపాయై నమః
22. ఓం ఏకాక్షర్యై నమః
23. ఓం ఏకానేకాక్షరాకృత్యై నమః
24. ఓం ఏతత్తదిత్య నిర్దేశ్యాయై నమః
25. ఓం ఏకానంద చిదాకృత్యై నమః
26. ఓం ఏవమిత్యాగమాబోధ్యాయై నమః
27. ఓం ఏకభక్తి మదర్చితాయై నమః
28. ఓం ఏకాగ్రచిత్త నిర్ధ్యాతాయై నమః
29. ఓం ఏషణా రహితాదృతాయై నమః
30. ఓం ఏలా సుగంధి చికురాయై నమః
31. ఓం ఏనఃకూట వినాశిన్యై నమః
32. ఓం ఏక భోగాయై నమః
33. ఓం ఏక రసాయై నమః
34. ఓం ఏకైశ్వర్య ప్రదాయిన్యై నమః
35. ఓం ఏకాతపత్ర సామ్రాజ్యప్రదాయై నమః
36. ఓం ఏకాంత పూజితాయై నమః
37. ఓం ఏధమాన ప్రభాయై నమః
38. ఓం ఏజదనేజజ్జగదీశ్వర్యై నమః
39. ఓం ఏక వీరాది సంసేవ్యాయై నమః
40. ఓం ఏక ప్రభావశాలిన్యై నమః

**3. ఐం హ్రీం శ్రీం నిత్యక్లిన్నా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 41 నుండి 60 వరకు నామములను చదవాలి.



41. ఓం ఈకార రూపాయై నమః
42. ఓం ఈశిత్ర్యై నమః
43. ఓం ఈప్సితార్థ ప్రదాయిన్యై నమః
44. ఓం ఈదృగిత్య వినిర్దేశ్యాయై నమః
45. ఓం ఈశ్వరత్వ విధాయిన్యై నమః
46. ఓం ఈశానాది బ్రహ్మమయ్యై నమః
47. ఓం ఈశిత్వాద్యష్ట సిద్ధిదాయై నమః
48. ఓం ఈక్షిత్ర్యై నమః
49. ఓం ఈక్షణ సృష్టాండ కోట్యై నమః
50. ఓం ఈశ్వర వల్లభాయై నమః
51. ఓం ఈడితాయై నమః

52. ఓం ఈశ్వరార్ధాంగ శరీరాయై నమః
53. ఓం ఈశాధి దేవతాయై నమః
54. ఓం ఈశ్వర ప్రేరణకర్త్యై నమః
55. ఓం ఈశ తాండవ సాక్షిణ్యై నమః
56. ఓం ఈశ్వరోత్సంగ నిలయాయై నమః
57. ఓం ఈతి బాధా వినాశిన్యై నమః
58. ఓం ఈహావి రహితాయై నమః
59. ఓం ఈశశక్త్యై నమః
60. ఓం ఈషత్స్మితాననాయై నమః

**4. ఐం హ్రీం శ్రీం భేరుండా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 61 నుండి 80 వరకు నామములను చదవాలి.



61. ఓం లకార రూపాయై నమః
62. ఓం లలితాయై నమః
63. ఓం లక్ష్మీ వాణీ నిషేవితాయై నమః
64. ఓం లాకిన్యై నమః
65. ఓం లలనా రూపాయై నమః
66. ఓం లసద్దాడిమ పాటలాయై నమః
67. ఓం లలంతికా లసత్ఫాలాయై నమః
68. ఓం లలాట నయనార్చితాయై నమః
69. ఓం లక్షణోజ్జ్వల దివ్యాంగ్యై నమః
70. ఓం లక్షకోట్యండ నాయికాయై నమః
71. ఓం లక్ష్యార్థాయై నమః
72. ఓం లక్షణా గమ్యాయై నమః
73. ఓం లబ్ధ కామాయై నమః
74. ఓం లతాతనవే నమః
75. ఓం లలామ రాజ దళికాయై నమః
76. ఓం లంబ ముక్తా లతాంచితాయై నమః
77. ఓం లంబోదర ప్రసువే నమః
78. ఓం లభ్యాయై నమః
79. ఓం లజ్జాఢ్యాయై నమః
80. ఓం లయ వర్జితాయై నమః

**5. ఐం హ్రీం శ్రీం వహ్నివాసినీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 81 నుండి 100 వరకు నామములను చదవాలి.



81. ఓం హ్రీంకార రూపాయై నమః
82. ఓం హ్రీంకార నిలయాయై నమః
83. ఓం హ్రీం పద ప్రియాయై నమః
84. ఓం హ్రీంకార బీజాయై నమః
85. ఓం హ్రీంకార మంత్రాయై నమః
86. ఓం హ్రీంకార లక్షణాయై నమః
87. ఓం హ్రీంకార జప సుప్రీతాయై నమః
88. ఓం హ్రీంమత్యై నమః
89. ఓం హ్రీం విభూషణాయై నమః
90. ఓం హ్రీం శీలాయై నమః
91. ఓం హ్రీం పదారాధ్యాయై నమః
92. ఓం హ్రీం గర్భాయై నమః
93. ఓం హ్రీం పదాభిధాయై నమః
94. ఓం హ్రీంకార వాచ్యాయై నమః
95. ఓం హ్రీంకార పూజ్యాయై నమః
96. ఓం హ్రీంకార పీఠికాయై నమః
97. ఓం హ్రీంకార వేద్యాయై నమః
98. ఓం హ్రీంకార చింత్యాయై నమః
99. ఓం హ్రీం నమః
100. ఓం హ్రీం శరీరిణ్యై నమః

**6. ఐం హ్రీం శ్రీం మహా వజ్రేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 101 నుండి 120 వరకు నామములను చదవాలి.

101. ఓం హకార రూపాయై నమః
102. ఓం హలధృత్పూజితాయై నమః

103. ఓం హరిణేక్షణాయై నమః
104. ఓం హర ప్రియాయై నమః
105. ఓం హరారాధ్యాయై నమః
106. ఓం హరి బ్రహ్మేంద్ర వందితాయై నమః
107. ఓం హయారూఢా సేవితాంఘ్ర్యై నమః
108. ఓం హయమేధ సమర్చితాయై నమః



109. ఓం హర్యక్ష వాహనాయై నమః
110. ఓం హంస వాహనాయై నమః
111. ఓం హత దానవాయై నమః
112. ఓం హత్యాది పాపశమన్యై నమః
113. ఓం హరిదశ్వాది సేవితాయై నమః
114. ఓం హస్తికుంభోత్తుంగ కుచాయై నమః
115. ఓం హస్తికృత్తి ప్రియాంగనాయై నమః
116. ఓం హరిద్రా కుంకుమాదిగ్ధాయై నమః
117. ఓం హర్యశ్వాద్యమరార్చితాయై నమః
118. ఓం హరి కేశ సఖ్యై నమః
119. ఓం హాది విద్యాయై నమః
120. ఓం హాలా మదాలసాయై నమః

**7. ఐం హ్రీం శ్రీం శివదూతీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి అని** చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 121 నుండి 140 వరకు నామములను చదవాలి.

121. ఓం సకార రూపాయై నమః
122. ఓం సర్వజ్ఞాయై నమః
123. ఓం సర్వేశ్యై నమః
124. ఓం సర్వ మంగళాయై నమః
125. ఓం సర్వ కర్త్ర్యై నమః
126. ఓం సర్వ భర్త్ర్యై నమః



127. ఓం సర్వ హంత్ర్యై నమః
128. ఓం సనాతన్యై నమః
129. ఓం సర్వానవద్యాయై నమః
130. ఓం సర్వాంగ సుందర్యై నమః
131. ఓం సర్వ సాక్షిణ్యై నమః
132. ఓం సర్వాత్మికాయై నమః
133. ఓం సర్వ సౌఖ్యదాత్ర్యై నమః
134. ఓం సర్వ విమోహిన్యై నమః
135. ఓం సర్వాధారాయై నమః
136. ఓం సర్వగతాయై నమః
137. ఓం సర్వావగుణ వర్జితాయై నమః
138. ఓం సర్వారుణాయై నమః
139. ఓం సర్వ మాత్రే నమః
140. ఓం సర్వభూషణ భూషితాయై నమః

**8. ఐం హ్రీం శ్రీం త్వరితా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి అని** చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 141 నుండి 160 వరకు నామములను చదవాలి.

141. ఓం కకారార్థాయై నమః
142. ఓం కాలహంత్ర్యై నమః
143. ఓం కామేశ్యై నమః
144. ఓం కామితార్థదాయై నమః
145. ఓం కామ సంజీవిన్యై నమః
146. ఓం కల్యాయై నమః



147. ఓం కఠిన స్తన మండలాయై నమః
148. ఓం కరభోరవే నమః
149. ఓం కళానాథ ముఖ్యై నామః
150. ఓం కచజితాంబుదాయై నమః
151. ఓం కటాక్షస్యంది కరుణాయై నమః
152. ఓం కపాలి ప్రాణనాయికాయై నమః
153. కారుణ్య విగ్రహాయై నమః
154. ఓం కాంతాయై నమః
155. ఓం కాంతి ధూత జపావళ్యై నమః
156. ఓం కళాలాపాయై నమః
157. ఓం కంబుకంఠ్యై నమః
158. ఓం కర నిర్జిత పల్లవాయై నమః

159. కల్పవల్లీ సమభుజాయై నమః

160. ఓం కస్తూరీ తిలకాంచితాయై నమః

**9. ఐం హ్రీం శ్రీం కులసుందరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 161 నుండి 180 వరకు నామములను చదవాలి.



161. ఓం హకారార్థాయై నమః

162. ఓం హంసగత్యై నమః

163. ఓం హాటకాభరణోజ్జ్వలాయై నమః

164. ఓం హార హారి కుచాభోగాయై నమః

165. ఓం హాకిన్యై నమః

166. ఓం హల్య వర్జితాయై నమః

167. ఓం హరిత్పతి సమారాధ్యాయై నమః

168. ఓం హటాత్కారహతాసురాయై నమః

169. ఓం హర్ష ప్రదాయై నమః

170. ఓం హవిర్భోక్త్ర్యై నమః

171. ఓం హార్దసంతమసాపహాయై నమః

172. ఓం హల్లీసలాస్య సంతుష్టాయై నమః

173. ఓం హంస మంత్రార్థ రూపిణ్యై నమః

174. ఓం హానోపాదాన నిర్ముక్తాయై నమః

175. ఓం హర్షిణ్యై నమః

176. ఓం హరి సోదర్యై నమః

177. ఓం హాహాహూహూ ముఖస్తుత్యాయై నమః

178. ఓం హానివృద్ధి వివర్జితాయై నమః

179. ఓం హయ్యంగ వీన హృదయాయై నమః

180. ఓం హరికోపారుణాంశుకాయై నమః

**10. ఐం హ్రీం శ్రీం నిత్యా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 181 నుండి 200 వరకు నామములను చదవాలి.



181. ఓం లకారాఖ్యాయై నమః

182. ఓం లతా పుజ్యాయై నమః

183. ఓం లయస్థిత్యుద్భవేశ్వర్యై నమః

184. ఓం లాస్యదర్శన సంతుష్టాయై నమః

185. ఓం లాభాలాభ వివర్జితాయై నమః

186. ఓం లంఘ్యేతరాజ్ఞాయై నమః

187. ఓం లావణ్య శాలిన్యై నమః

188. ఓం లఘు సిద్ధదాయై నమః

189. ఓం లాక్షారస సవర్ణాభాయై నమః

190. ఓం లక్ష్మణాగ్రజ పూజితాయై నమః

191. ఓం లభ్యేతరాయై నమః

192. ఓం లబ్ధభక్తి సులభాయై నమః

193. ఓం లాంగలాయుధాయై నమః

194. ఓం లగ్నచామరహస్త శ్రీశారదా పరివీజితాయై నమః

195. ఓం లజ్జాపద సమారాధ్యాయై నమః

196. ఓం లంపటాయై నమః

197. ఓం లకులేశ్వర్యై నమః

198. ఓం లబ్ధ మానాయై నమః

199. ఓం లబ్ధ రసాయై నమః

200. ఓం లబ్ధ సంపత్సమున్నత్యై నమః

**11. ఐం హ్రీం శ్రీం నీలపతాక నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 201 నుండి 220 వరకు నామములను చదవాలి.



201. ఓం హ్రీంకారిణ్యై నమః

202. ఓం హ్రీంకారాద్యాయై నమః

203. ఓం హ్రీం మధ్యాయై నమః

204. ఓం హ్రీం శిఖామణ్యై నమః

205. ఓం హ్రీంకార కుండాగ్నిశిఖాయై నమః

206. ఓం హ్రీంకార శశిచంద్రికాయై నమః

207. ఓం హ్రీంకార భాస్కరరుచ్యై నమః

208. ఓం హ్రీంకారాంభోదచంచలాయై నమః

209. ఓం హ్రీంకార కందాంకురికాయై నమః
210. ఓం హ్రీంకారైకపరాయణాయై నమః
211. ఓం హ్రీంకార దీర్ఘికాహంస్యై నమః
212. ఓం హ్రీంకారోద్యానకేకిన్యై నమః
213. ఓం హ్రీంకారారణ్యహరిణ్యై నమః
214. ఓం హ్రీంకారావాలవల్లర్యై నమః
215. ఓం హ్రీంకార పంజరశుక్యై నమః
216. ఓం హ్రీంకారాంగణదీపికాయై నమః
217. ఓం హ్రీంకార కందరాసింహ్యై నమః
218. ఓం హ్రీంకారాంభోజభృంగికాయై నమః
219. ఓం హ్రీంకార సుమనోమాధ్వ్యై నమః
220. ఓం హ్రీంకార తరుమంజర్యై నమః

**12. ఐం హ్రీం శ్రీం విజయా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 221 నుండి 240 వరకు నామములను చదవాలి.



221. ఓం సకారాఖ్యాయై నమః
222. ఓం సమరసాయై నమః
223. ఓం సకలాగమ సంస్తుతాయై నమః
224. ఓం సర్వవేదాంత తాత్పర్యభూమ్యై నమః
225. ఓం సద సదాశ్రయాయై నమః
226. ఓం సకలాయై నమః
227. ఓం సచ్చిదానందాయై నమః
228. ఓం సాధ్యాయై నమః
229. ఓం సద్గతి దాయిన్యై నమః
230. ఓం సనకాది మునిధ్యేయాయై నమః
231. ఓం సదాశివ కుటుంబిన్యై నమః
232. ఓం సకలాధిష్ఠానరూపాయై నమః
233. ఓం సత్యరూపాయై నమః
234. ఓం సమాకృత్యై నమః
235. ఓం సర్వ ప్రపంచ నిర్మాత్ర్యై నమః
236. ఓం సమానాధిక వర్జితాయై నమః
237. ఓం సర్వోత్తుంగాయై నమః
238. ఓం సంగహీనాయై నమః
239. ఓం సగుణాయై నమః
240. ఓం సకలేష్టదాయై నమః

**13. ఐం హ్రీం శ్రీం సర్వమంగళా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 241 నుండి 260 వరకు నామములను చదవాలి.



241. ఓం కకారిణ్యై నమః
242. ఓం కావ్యలోలాయై నమః
243. ఓం కామేశ్వర మనోహరాయై నమః
244. ఓం కామేశ్వర ప్రాణనాడ్యై నమః
245. ఓం కామేశోత్సంగ వాసిన్యై నమః
246. ఓం కామేశ్వరాలింగితాంగ్యై నమః
247. ఓం కామేశ్వర సుఖప్రదాయై నమః
248. ఓం కామేశ్వర ప్రణయిన్యై నమః
249. ఓం కామేశ్వర విలాసిన్యై నమః
250. ఓం కామేశ్వర తపస్సిద్ధ్యై నమః
251. ఓం కామేశ్వర మనఃప్రియాయై నమః
252. ఓం కామేశ్వర ప్రాణనాథాయై నమః
253. ఓం కామేశ్వర విమోహిన్యై నమః
254. ఓం కామేశ్వర బ్రహ్మవిద్యాయై నమః
255. ఓం కామేశ్వర గృహేశ్వర్యై నమః
256. ఓం కామేశ్వరాహ్లాదకర్యై నమః
257. ఓం కామేశ్వర మహేశ్వర్యై నమః
258. ఓం కామేశ్వర్యై నమః
259. ఓం కామకోటి నిలయాయై నమః
260. ఓం కాంక్షితార్థదాయై నమః

**14. ఐం హ్రీం శ్రీం జ్వాలామాలినీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 261 నుండి

280 వరకు నామములను చదవాలి.



261. ఓం లకారిణ్యై నమః
262. ఓం లబ్ధరూపాయై నమః
263. ఓం లబ్ధధియే నమః
264. ఓం లబ్ధ వాంఛితాయై నమః
265. ఓం లబ్ధ పాప మనోదూరాయై నమః
266. ఓం లబ్ధాహంకార దుర్గమాయై నమః
267. ఓం లబ్ధ శక్త్యై నమః
268. ఓం లబ్ధ దేహాయై నమః
269. ఓం లబ్ధైశ్వర్యసమున్నత్యై నమః
270. ఓం లబ్ధ బుద్ధ్యై నమః
271. ఓం లబ్ధ లీలాయై నమః
272. ఓం లబ్ధ యౌవనశాలిన్యై నమః
273. ఓం లబ్ధాతిశయసర్వాంగసౌందర్యాయై నమః
274. ఓం లబ్ధ విభ్రమాయై నమః
275. ఓం లబ్ధ రాగాయై నమః
276. ఓం లబ్ధ గత్యై నమః
277. ఓం లబ్ధ నానాగమస్థిత్యై నమః
278. ఓం లబ్ధ భోగాయై నమః
279. ఓం లబ్ధ సుఖాయై నమః
280. ఓం లబ్ధ హర్షాభిపూజితాయై నమః

**15. ఐం హ్రీం శ్రీం చిత్రా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ, త్రిశతి నామములలో 281 నుండి 300 వరకు నామములను చదవాలి.

281. ఓం హ్రీంకార మూర్త్యై నమః
282. ఓం హ్రీంకార సౌధశృంగకపోతికాయై నమః
283. ఓం హ్రీంకార దుగ్ధబ్ధిసుధాయై నమః
284. ఓం హ్రీంకార కమలేందిరాయై నమః
285. ఓం హ్రీంకర మణిదీపార్చిషే నమః
286. ఓం హ్రీంకార తరుశారికాయై నమః
287. ఓం హ్రీంకార పేటకమణ్యై నమః



288. ఓం హ్రీంకారాదర్శబింబికాయై నమః
289. ఓం హ్రీంకార కోశాసిలతాయై నమః
290. హ్రీంకారాస్థాననర్తక్యై నమః
291. ఓం హ్రీంకార శుక్తికా ముక్తామణ్యై నమః
292. ఓం హ్రీంకార బోధితాయై నమః
293. ఓం హ్రీంకార మయసౌర్ణ స్తంభవిద్రుమ పుత్రికాయై నమః
294. ఓం హ్రీంకార వేదోపనిషదే నమః
295. ఓం హ్రీంకారాధ్వరదక్షిణాయై నమః
296. ఓం హ్రీంకార నందనారామనవకల్పక వల్లర్యై నమః
297. ఓం హ్రీంకార హిమవద్గంగాయై నమః
298. ఓం హ్రీంకారార్ణవకౌస్తుభాయై నమః
299. ఓం హ్రీంకార మంత్రసర్వస్వాయై నమః
300. ఓం హ్రీంకార పరసౌఖ్యదాయై నమః (300)



**16. ఐం హ్రీం శ్రీం మహానిత్యా నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి** అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయవలెను. ఇక్కడ లలితా అష్టోత్తరము కానీ, సహస్రనామములు కానీ చదువుతూ పూజ చేయవలెను.

**17. ధూపం**

కామేశ్వరీ నిత్యా దేవతాప్రీత్యర్థం అరిషడ్వర్గ విసర్జన యోగ్యతా సిద్ధ్యర్థే ధూపమాఘ్రాపయామి అని చెబుతూ సువాసినికి ధూపము ఆఘ్రాణింపజేయవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు ధూపము ఆఘ్రాణింపజేయవలెను.

**18. దీపం**

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం అంతఃకరణ దర్శనా యోగ్యతా సిద్ధ్యర్థం దీపం దర్శయామి అని చెబుతూ, సువాసినికి దీపము చూపించవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న

ఉపాసకులు దీపము చూపించవలెను.

**19. నైవేద్యము**

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ఆత్మనివేదనార్థం యథాశక్తి నైవేద్యం నివేదయామి అని చెబుతూ సువాసినికి మధుర భక్ష్యములు, ఫలములు నివేదన చేయవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు మధుర భక్ష్యములు, ఫలములు నివేదన చేయవలెను.

**20. తాంబూలం**

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం తాంబూలం సమర్పయామి అని చెబుతూ, సువాసినికి తాంబూలం సమర్పించవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు తాంబూలం సమర్పించాలి.

**21. హారతి**

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి అని చెబుతూ, సువాసినికి హారతి ఇస్తూ, 16 రాగములలో ఒక రాగంతో ఒక పాటలోని కనీసం రెండు పంక్తులు పాడాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు హారతి ఇస్తూ, మిగిలిన రాగములలో ఒక రాగముతో ఒక పాటలోని కనీసం రెండు పంక్తులు పాడాలి. ఈ విధముగా, 16 మంది సువాసినులకు ఒకరి తరువాత ఒకరికి హారతి ఇచ్చేటప్పుడు ఒక్కొక్కరి వద్దా ఒక్కొక్క రాగము చొప్పున 16 రాగములలో పాటలోని కనీసం రెండు పంక్తులు పాడాలి.

| | |
|---|---|
| 1. బౌళి | 9. ఆనందభైరవి |
| 2. మోహన | 10. మాయమాళవ గౌళ |
| 3. హంసధ్వని | 11. కల్యాణ వసంతం |
| 4. హిందోళం | 12. సింధు భైరవి |
| 5. లలిత | 13. అభేరి |
| 6. అమృతవర్షిణి | 14. కల్యాణి |
| 7. రేవతి | 15. కాంభోజి |
| 8. జయంతశ్రీ | 16. మధ్యమావతి |

## 17. మంత్రపుష్పము

కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహీ, తన్నో దుర్గిః ప్రచోదయాత్
కులకుమారి విద్మహే మంత్రకోటి సుధీమహీ తన్నః కౌలీ ప్రచోదయాత్
త్రిపురసుందరీ విద్మహే పీఠకామినీ ధీమహీ తన్నః క్లిన్నే ప్రచోదయాత్
నిత్యాదేవీ సిద్ధి ద్వారా, హంస మంత్ర యోగ సిద్ధ్యర్థం మంత్ర పుష్పం సమర్పయామి.
అని చెబుతూ ఉపాసకులు అందరూ ఒకేసారి వారి వారి సువాసినుల పాదముల మీద పుష్పములను సమర్పించవలెను.

### సమర్పణ

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,
మంత్రహీనం క్రియాహీనం,భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం
యత్పూజితం మయాదేవీ పరిపూర్ణం తదస్తుతే.
అనేన మయాకృత ఏతత్ విశేష షోడశ సువాసినీ పూజా ఫల ద్వారా,
అస్మిన్ గృహే, అస్మిన్ బంధు జన గృహే, నిత్య సౌభాగ్య సిద్ధ్యర్థం, సర్వం శ్రీ జగన్మాతార్పణ మస్తు.

అని చెప్పి, ఎడమ చేతితో ఆ అక్షతల మీదుగా జలమును పళ్లెములో విడువవలెను.
ఓం శాంతిః శాంతిః శాంతిః